గూడూరు సీఐగా సూర్య ప్రకాశ్

బాధ్యతలు చేపట్టిన సీఐ సూర్య ప్రకాశ్

గూడూరు, జనవరి 21: సీఐగా సూర్యప్రకాశ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గూడూరులో సీఐగా పని చేసిన బాబురావు హైదరాబాద్ ఐజీ కార్యాలయానికి బదిలీ అయినట్లు తెలిసింది. ఐజీ కార్యాలయంలో పనిచేసిన సూర్యప్రకాశ్ గూడూరులో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మహబూబాబాద్ ఎస్పీ రాంనాథ్‌కేకన్, డీఎస్పీ తిరుపతిరావును పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు.

యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా లింగయ్య

లింగయ్య యాదవ్

డోర్నకల్, జనవరి 21 : తెలంగాణ యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన మీగడ లింగయ్య ఎన్నికయ్యారు. ఈమేరకు యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్ మంగళవారం నియామకపత్రం అందజేశారు.

మెకానిక్‌పై కేసు

డోర్నకల్, జనవరి 21: గొల్లచర్ల క్రాస్ రోడ్డులో ఉన్న మెకానిక్‌పై మంగళవారం డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనది. సీఐ భూక్యా రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లచర్ల క్రాస్‌రోడ్డు మెకానిక్ బాసిపంగు సాగర్ ఓ బాలుడిని పనిలో పెట్టుకున్నారు. చైల్డ్‌లైన్ అధికారులు చూసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చైల్డ్‌లైన్ అధికారుల ఫిర్యాదు మేరకు మెకానిక్‌పై కేసు నమోదు చేశారు. బాలుడిని మహబూబాబాద్ చైల్డ్‌లైన్‌లో చేర్పించారు.

విద్యుత్ మోటర్లు స్వాధీనం చేసుకుంటున్న ఇరిగేషన్ ఏఈ వంశీ

విద్యుత్ మోటర్లు స్వాధీనం

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

గార్ల, జనవరి 21: గార్ల పెద్ద చెరువు శిఖ భూముల్లో వ్యవసాయ మోటర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గార్ల పెద్ద చెరువు శిఖంలో 396 ఎకరాల్లో 150 ఎకరాలకు పైగా ఆక్రమణదారులకు రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి పట్టా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై 'కబ్జా కోరల్లో గార్ల పెద్ద చెరువు' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో ఈనెల 20వ తేదీన ప్రచురితమైన కథనానికి వారు స్పందించారు. అక్రమంగా పట్టా చేసుకొని విద్యుత్ మోటర్లు పెట్టి సాగుచేస్తుండగా ఇరిగేషన్ అధికారులు విద్యుత్ మోటర్లను స్వాధీనం చేసుకున్నారు. కరెంట్ మోటర్లు, విద్యుత్ వైర్లు, స్టార్టర్లు, స్వాధీనం చేసుకున్నారు.

కురవి: ప్రజలను సముదాయిస్తున్న తహసీల్దార్ సునీల్‌రెడ్డి

గూడూరు: అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

చిన్నగూడూరు : గుండంరాజుపల్లిలో నిలదీస్తున్న గ్రామస్తులు

చిన్నవంగర: మండల కేంద్రంలో ప్రశ్నిస్తున్న యువకుడు

తొర్రూరు: అధికారులతో గ్రామస్తుల వాగ్వాదం

గ్రామ సభలు రసాభాస

- లబ్ధిదారుల జాబితాల్లో అనర్హులకు చోటు
- అధికారులపై ప్రజల ఆగ్రహం
- జిల్లా వ్యాప్తంగా నిలదీసిన జనం

మహబూబాబాద్, జనవరి 21 (నమస్తే తెలంగాణ): జిల్లాలో తొలిరోజు గ్రామ, వార్డు సభలు రసాభాసగా మారాయి. మంగళవారం రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయని అధికారులను ప్రజలు నిలదీశారు. మహబూబాబాద్ పట్టణం ఒకటో వార్డు వీధుల పూసలపల్లిలో మృతులకు రేషన్‌కార్డులు, రైతుభరోసా జాబితాలో చోటు కల్పించడంపై సీపీఐ లీడర్లతో కలిసి ప్రజలు అధికారులను నిలదీశారు. అర్హులు ఉన్నప్పటికీ చనిపోయిన వారికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వేమనూరు, మహబూబాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో అధికారులను ప్రజలు నిలదీశారు. ఎందుకు అర్హులకు అన్యాయం చేస్తూ అనర్హులను ఎంపిక చేశారని అడిగారు.

'ప్రజాపాలన'లో దరఖాస్తు చేసుకున్నా..

డోర్నకల్: మండలంలోని తోడేళ్లగూడెం, వెన్నారం, గొల్లచర్ల, బొడ్రాయితండా, కన్నెగుండ్ల, చిలుకొయ్యలపాడు, జోగ్య తండా, లింబ్యాతండాల్లో గ్రామసభలు మంగళవారం నిర్వహించారు. గొల్లచర్ల గ్రామ సభలో తహసీల్దార్ కృష్ణవేణి, టీపీ వెంకన్నను ప్రజలు నిలదీశారు. అర్హుల పేర్లు లిస్టులో లేవని వాగ్వాదానికి దిగారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టులో గొల్లచర్ల ఎస్సీకాలనీకి చెందిన ఒక్కరి పేరు కూడా లేకపోవడంపై ఆగ్రహించారు. తాము ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నా అన్యాయం చేశారని మండిపడ్డారు. ఉపాధి హామీ పనిచేసి రెండు నెలలైనా బిల్లులు ఇవ్వలేదని కూలీలు తెలిపారు. తోడేళ్లగూడెంలో సంక్షేమ పథకాలపై అధికారులను ప్రజలు నిలదీశారు. లిస్ట్‌లో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2గంటలు తర్వాత జరిగిన గ్రామ సభల్లో ప్రజలు లేరు. ప్రస్తుతం పని రోజులు కావున అధికారులు నిర్వహించిన గ్రామ సభల్లో ప్రజలు పాల్గొన లేదు.

డోర్నకల్: గొల్లచర్ల గ్రామ సభలో తహశీల్దార్ కృష్ణవేణి, టీపీ వెంకన్నను నిలదీస్తున్న ప్రజలు

చింతలపల్లి గ్రామ సభ వాయిదా

తొర్రూరు: లబ్ధిదారుల జాబితాలో అనర్హుల పేర్లు వచ్చాయని గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. మండలంలో చింతలపల్లి, అమ్మాపురం, చీకటాయపాలెం, మాటేడు, కిష్టాపురం, వెలికట్టే, కొమ్మనపల్లి, జీకేతండా గ్రామసభలు జరిగాయి. చింతలపల్లిలో అధికారులు ఆత్మీయ భరోసా లబ్ధిదారుల పేర్లు చదువుతుండగా భూమి ఉన్న వారిని కూడా ఎంపిక చేశారంటూ గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు. అర్హులకు బదులు అనర్హులను ఎంపిక చేశారని వాగ్వాదానికి దిగారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాత పూర్వకంగా ఇవ్వాలని, పేర్లు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని గ్రామ ప్రత్యేక అధికారి, మండల వ్యవసాయాధికారి అధికారి ఎ.భాస్కర్ సర్దిచెప్పారు. దీంతో చింతలపల్లిలో గ్రామ సభ వాయిదా పడిందని ఆయన ప్రకటించారు. కాగా, తొర్రూరు పట్టణంలోని 1, 5, 9, 13 వార్డుల్లో మంగళవారం సభలు జరిగాయి. ఒకటో వార్డులో వైస్ చైర్మన్ జీనుగా సురేందర్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కమిషనర్ శాంతికుమార్, మేనేజర్ కట్ట స్వామి కౌన్సిలర్లు భూసాని రాము, గుగులోత్ శంకర్, చకిలేలా అలిమేలు సునీత జైసింగ్ పాల్గొన్నారు.

'మేం అర్హులం కాదా?'

పెద్దవంగర: ప్రభుత్వ పథకాలకు తాము అర్హులం కాదా? అంటూ పలు గ్రామాల్లో అధికారులను ప్రజలు నిలదీశారు. మంగళవారం మండలంలోని అవుతాపురం, చిన్నవంగర, ఎల్బీ తండా, బొమ్మకల్లు, కండ్యాతండా, పోచంపల్లిలో గ్రామసభలు నిర్వహించారు. లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. దీంతో తాము అర్హులం కాదా? అంటూ ప్రజలు ఒక్కసారిగా అధికారులపై మండిపడ్డారు. బొమ్మకల్లులో కొంతమంది రైతుల భూములకు రైతుభరోసా ఇచ్చేది లేదని పేర్లు చదివి వినిపించగా రైతులు ఆగ్రహించారు. క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వేణుమాధవ్, తహసీల్దార్ మహేందర్, ఏవో స్వామి పాల్గొన్నారు.

అనర్హులను ఎలా ఎంపిక చేస్తరు?

కేసముద్రం: ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులుగా అనర్హులకు ఎలా ఎంపిక చేస్తారని ప్రజలు అధికారులను నిలదీశారు. మండలంలోని కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, అమినాపురం, ధన్నసరి గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. కేసముద్రం విలేజ్‌లో ఇందిరమ్మ ఇళ్ల కోసం 1,778 మంది దరఖాస్తు చేసుకోగా అధికారులు 480 మందితో జాబితా తయారు చేశారు. 1,575 మందికి ఉపాధి హామీ కార్డులు ఉండగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు కేవలం 139 మంది పేర్లు మాత్రమే చదివి వినిపించారు. ఇదే పరిస్థితి అన్ని గ్రామాల్లో ఉంది.

ఇనుగుర్తి: కోమటిపల్లిలో అధికారులను నిలదీస్తున్న కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రావుల మల్లేశం

దీంతో ఆగ్రహానికి గురైన మహిళలు అధికారులను నిలదీశారు. అధికారులు, కొందరు నాయకులు కుమ్మక్కై వారికి అనుకూలంగా ఉన్న వారిని ఎంపిక చేశారని ఆరోపించారు. కేసముద్రం స్టేషన్ జీపీలో తమకు గత ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయగా నిర్మాణ పనులు ప్రారంభించామని, ఇప్పుడు ప్రభుత్వం మారగా తమకు ఎందుకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. భారీ వర్షాలకు ఇళ్లు కూలిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ నాయకులతోనూ వాగ్వాదానికి దిగారు. అర్హులకు ఇవ్వకుండా అనర్హులను ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు.

లబ్ధిదారుల జాబితాల్లో అనర్హులే ఎక్కువ

ఇనుగుర్తి: మండలంలోని కోమటిపల్లి, చిన్నముప్పారం, అయ్యగారిపల్లి, లక్ష్మీపురం గ్రామసభల్లో జాబితాల్లో అనర్హులే ఎక్కువగా ఉన్నారని ప్రజలు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను విస్మరించి, ధనికులకే ప్రాధాన్యం ఇచ్చిందని ప్రజలు ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల జాబితాలో వ్యవసాయ భూములు ఉన్నవారు కూడా ఉండటంతో ప్రజలు అధికారులను నిలదీశారు. ఆత్మీయ భరోసాకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20రోజులు ఉపాధి హామీ పనికి వెళ్లిన వారు అర్హులని రాష్ట్ర ప్రభుత్వం నిబంధన పెట్టడం సరికాదని, అనారోగ్యం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు పనికి వెళ్లకపోతే వారి పేర్లు తొలగిస్తారా? అని అధికారులపై ప్రజలు మండిపడ్డారు. వెంటనే జాబితాలోని అనర్హుల పేర్లు తొలగించి అర్హులను చేర్చాలని కోమటిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రావుల మల్లేశం అధికారులను కోరారు.

'వందల్లో దరఖాస్తు చేసుకుంటే.. జాబితాలో పదుల్లో పేర్లా?'

కురవి: మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో అధికారులు రేషన్‌కార్డు లబ్ధిదారుల జాబితా చదివారు. రేషన్‌కార్డుల కోసం వందలాది మంది దరఖాస్తు చేసుకుంటే 60మంది పేర్లు జాబితాలో ఉండటం ఏమిటని బీఆర్‌ఎస్ నాయకులు సంగెం భరత్, దుడ్డెల వినోద్, సీపీఐ నాయకులు కర్నం రాజన్న, తురక రమేశ్, బీజేపీ నాయకుడు శ్రీరామోజు నాగరాజు అధికారులను నిలదీశారు. ఇది నిరంతర ప్రక్రియ అని, జాబితాలో పేరు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటూ మండల ప్రత్యేక అధికారి నర్సింహస్వామి సముదాయించారు. వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టు సైతం తక్కువ మంది పేర్లు ఉండగా మహిళలు అధికారులను నిలదీశారు. భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా పేర్లు చదవగానే మహిళలు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కువ మంది భూమి ఉన్న వారే ఉన్నారని, భూమిలేని నిరుపేదల పేర్లు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు చెప్పారు. రుణమాఫీ ఇంత వరకు అందలేదని కొందరు రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తహసీల్దార్‌లు సునీల్‌రెడ్డి, శారద, ఎంపీడీవో వీరబాబు, ఆర్ఐ రవికుమార్, ఏవోలు చాయారాజ్, నర్సింహారావు పాల్గొన్నారు.

ఇళ్ల సర్వేలో తప్పులపై గ్రామస్తుల ఆగ్రహం

చిన్నగూడూరు: మండలంలోని గుండంరాజుపల్లి, పగిడిపల్లి, మేఘ్యాతండా గ్రామాల్లో మంగళవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. అధికారులు లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తప్పులు ఉన్నాయంటూ గుండంరాజుపల్లి గ్రామస్తులు నిలదీసి, రీ సర్వే చేయాలన్నారు. ఆయా పథకాల్లో అనర్హుల పేర్లు తొలగించాలంటూ గ్రామస్తులు ఆందోళన చేశారు. గ్రామంలో 48మంది రైతులకు ఇప్పటివరకు రుణమాఫీ కాలేదని, స్థానికులు తహసీల్దార్ మహబూబ్‌అలీకి గ్రామసభలో వినతిపత్రం అందించారు. ప్రత్యేకాధికారులు భీమ్లానాయక్, రవికుమార్, కార్యదర్శులు శ్రీకాంత్, శ్రీనివాస్, సరిత, ఏఈఈలు పవన్, సరిత ఉన్నారు.

'ఆందోళన వద్దు.. మళ్లీ దరఖాస్తు చేసుకోండి'

నెల్లికుదురు: మండల కేంద్రంతోపాటు కాచికల్, ఆలేరు, హేమ్లాతండా, మునిగలవీడు, మేచరాజుపల్లిలో గ్రామసభలు జరిగాయి. అధికారులు లబ్ధిదారుల పేర్లు చదివి, అభ్యంతరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. జాబితాల్లో పేరు లేనివారు ఆందోళన చెందకుండా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. తహసీల్దార్ కె.రాజు, ఎంపీడీవో డీ.బాలరాజు, డిప్యూటీ తహసీల్దార్ టీ.తరంగిణి, ఎంపీవో బీ.పద్మ, ఎంఏవో యాస్మీన్ పాల్గొన్నారు.

'నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయలే'

గూడూరు: మండలంలోని పొనుగోడు గ్రామసభలో ప్రజలు నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగలేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లలో అనర్హుల పేర్లు నమోదు చేశారని, ఇళ్లు గతంలో నిర్మించుకున్న 12 మందికి జాబితాలో పేర్లు ఉన్నాయన్నాయని ఆరోపించారు. భూములు ఉన్న వారినే ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఎందుకు ఎంపిక చేశారని హాజరైన అధికారులను ప్రజలు ప్రశ్నించారు.

ఆరు గ్యారెంటీలపై నిలదీత

నర్సింహులపేట: మండలంలోని నర్సింహులపేట, నరసింహాపురం బంజర, జయపురం, బొజ్జన్నపేట, లోక్యాతండా, పకీరతండా గ్రామ సభల్లో ప్రజలు ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రేషన్ కార్డుల కోసం గ్రామసభల్లో ప్రజలు అధికారులను నిలదీశారు. నర్సింహులపేట, బంజరలో అర్హులైన వారికి రేషన్ కార్డులు రాలేదని అధికారులను నిలదీస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. జయపురం, బొజ్జన్నపేట, లోక్యాతండా, పకీరతండాల్లో ఆరు గ్యారెంటీలపై అధికారులను నిలదీశారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, ఏవో వినయ్‌కుమార్, ఎంపీవో యాకయ్య, గ్రామల ప్రత్యేకాధికారులు సౌమ్య, రామ్మోహన్‌రావు, అఖిల్, శరత్‌బాబు పాల్గొన్నారు.

'అనర్హులకు ఎందుకు ఎంపిక చేశారు?'

దంతాలపల్లి/మరిపెడ: మండలంలోని గున్నెపల్లి, ఆగపేట, తూర్పుతండ, బొడ్లాడ గ్రామ సభల్లో అధికారులు లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించగా, అనర్హులను ఎందుకు ఎంపిక చేశారంటూ అధికారులను నిలదీశారు. గున్నెపల్లిలో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ పాల్గొన్నారు. తహసీల్దార్ చంద్రరాజేశ్వర్, ఎంపీడీవో వివేక్‌రాం, ఏవో వాహిని, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, ఏఎంసీ వైస్ చైర్మన్ భట్టునాయక్ పాల్గొన్నారు. కాగా, ఎమ్మెల్యే మండల కేంద్రంలోని పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఇటీవల వైద్యం కోసం దవాఖానకు వచ్చిన మహిళపై నిర్లక్ష్యం వహించిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఎంహెచ్‌వో మురళీధర్ ఉన్నారు. కాగా, మరిపెడ మండలం డీఎస్‌ఆర్ తండా సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.

'అర్హులందరికీ సంక్షేమ పథకాలు'

బయ్యారం/గార్ల: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బయ్యారం మండలం నామాలపాడులో గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ పథకాలు అందుతాయన్నారు. స్పెషల్ ఆఫీసర్లు శ్రీనివాసరావు, వెంటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సెక్రటరీ సంగీత, నాయకులు ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మసలయ్య వేదికపై కూర్చోటంతో చర్చనీయంగా మారింది. గార్ల మండలం పోచారం గ్రామ సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడారు. ప్రభుత్వ పథకాల దరఖాస్తు నిరంతర ప్రక్రియ అన్నారు. డీపీవో హరిప్రసాద్, ఎంపీడీవో మంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: గున్నెపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

గార్ల: పోచారంలో మాట్లాడుతున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

కురవి: గ్రామసభలో అధికారులతో వాగ్వాదం చేస్తున్న నిరుపేద కూలీలు

కేసముద్రం విలేజీ జీపీలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

చిన్నగూడూరు : తహసీల్దార్‌కు రైతు రుణమాఫీ చేయాలని వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

తొర్రూరు: సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOSS OF PASSPORT

★ I, NITESH MUNDADA, S/o VENUGOPAL MUNDADA, R/o H.No. 8-4-71, Sri Krishna Colony, Station Road, WARANGAL Dist., TG, have Lost the Passport bearing No. B3795251. while travelling from my house to Polavari Street, Girmajipet by bike. If anyone is found, please inform me at the above address and contact M: +91 99083 50505

NTW-17465

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సంక్షేమ పథకాలు అర్హులకే ఇవ్వాలి

డీటీకి వినతిపత్రం అందజేస్తున్న సైదులు

నెల్లికుదురు, జనవరి 21: సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అర్హులకు మాత్రమే ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు డిమాండ్ చేశారు. మండలంలోని మునిగలవీడు గ్రామసభలో ప్రత్యేకాధికారి, డీటీ తరంగిణికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఏటా రూ.12వేలు తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. సీపీఎం నాయకులు సత్యనారాయణ, మచ్చ వెంకన్న, ఎండీ యాకుబ్, మహేశ్ పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

మరిపెడ, జనవరి 21: వాసవీ కబ్ల్, వాసవీ వనితా క్లబ్ నూతన కార్యవర్గాల ప్రమాణస్వీకారం మంగళవారం జరిగింది. వాసవీ కబ్ల్ అధ్యక్షుడిగా తల్లాడ చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా గర్రేపల్లి నగేష్, కోశాధికారిగా కటకం కిషోర్, వనితా కబ్ల్ అధ్యక్షురాలిగా తల్లాడ స్వర్ణలత, ప్రధానకార్యదర్శిగా గర్రేపల్లి హరిత, కోశాధికారిగా కటకం స్వాతి ప్రమాణస్వీకారం చేశారు.

మోటర్ ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా దామోదర్

తొర్రూరు, జనవరి 21: తొర్రూరు మోటర్ ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా జిలుకర దామోదర్ ఎన్నికయ్యారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఎన్నికలు జరిగాయి. మొత్తం 227 ఓట్లకు 140 ఓట్లు ఆయనకు పోలవగా ప్రత్యర్థిపై 47ఓట్ల తేడాతో విజయం సాధించారు. దీంతో యూనియన్ సభ్యులు పటాకులు కాల్చి, స్వీట్లు పంచారు. నూతన అధ్యక్షుడిని సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

తొర్రూరులో మోటర్ ఓనర్స్, డ్రైవర్స్ నూతన కమిటీ కార్యవర్గం

ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకే గ్రామసభలు

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సీతారాములు

తొర్రూరు జనవరి 21: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కోసం మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు గ్రామసభలు నామమాత్రంగా నిర్వహిస్తోందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సభల్లో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలపై అధికారుల నుంచి సరైన స్పష్టత లేదన్నారు. గ్రామ సభల్లో అధికార పార్టీ నాయకులు నిలదీస్తున్నారని తెలిపారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, ఎస్కే అంకూస్, కాలునాయక్, రాయిశెట్టి వెంకన్న, జాటోత్ స్వామి, భాస్కర్, సోమలింగం, డిష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సీతారాములు


తనిఖీ చేస్తున్న ఏడీఏ విజయ్‌చంద్ర

డోర్నకల్ సొసైటీ యూరియా గోదాం తనిఖీ

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

డోర్నకల్, జనవరి 21: 'నమస్తే తెలంగాణ'లో సోమవారం 'యూరియా కోసం రైతులు బారులు' శీర్షికన ప్రచురితమైన కథనంపై ఏడీఏ విజయ్‌చంద్ర స్పందించారు. మంగళవారం డోర్నకల్ సొసైటీ యూరియా గోదామును తనిఖీ చేశారు. ఈ-పాస్ మిషన్‌లో ఆధార్ నమోదు ప్రక్రియ సాంకేతిక సమస్య వల్ల ఆలస్యమవుతోందని, అందువల్లే రైతులు వేచి ఉన్నారని తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా అమ్మకాలు చేయాలని సూచించారు. ఎంఏవో మురళీమోహన్, ఏఈవోలు పవన్, అవినాష్ పాల్గొన్నారు.

వర్గీకరణ ఉద్యమానికి ఎరుకల సంఘం మద్దతు

తొర్రూరు, జనవరి 21: ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నట్లు ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఆమె మాట్లాడారు. ఎరుకల సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు అనూష, జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు రూ.18వేల వేతనం ఇవ్వాలి

కురవి, జనవరి 21: ఇచ్చిన హామీ ప్రకారం ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. కురవి మండల కేంద్రం బస్టాండ్ నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశారు. పాదయాత్రను సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు ప్రారంభించి మాట్లాడారు. జిల్లా నాయకులు నాగన్న, పోతుగంటి మల్లయ్య, ఆశా యూనియన్ నాయకులు ఉపేంద్ర, సుజిత, సిరసాని కాళీశ్వరీ, నిర్మల, హేమలత, యాకమ్మ, ఉపేంద్ర, భద్రకాళీ, అరుణ, జయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

కురవి నుంచి కలెక్టరేట్‌కు ఆశాకార్యకర్తల పాదయాత్ర

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

దంతాలపల్లి, జనవరి 21: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ నాయిని రఘునందన్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్, మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, ఏఎంసీ వైస్ చైర్మన్ భట్టునాయక్ నివాళులు అర్పించారు.

ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలి

బయ్యారం, జనవరి 21: ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రవీందర్, దస్తగిరి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో దేవేంద్రాచారి చేతులమీదుగా ఆ సంఘ బయ్యారంశాఖ పోస్టర్, స్టిక్కర్, క్యాలెండర్ ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, ఉపాధ్యక్షులు వీరన్న, విజయశాంతి, కార్యదర్శులు లక్ష్మి, అరుణ దేవి, ప్రవీణ్, సునీల్, లక్ష్మీనారాయణ, రాజు, రామారావు, రామకృష్ణ, రమేశ్‌పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నెల్లికుదురు/బయ్యారం, జనవరి 21: పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. నెల్లికుదురు మండలం మునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నన్నపనేని స్వప్న గుగులోత్ కౌసల్య-లక్ష్మణ్ ఫౌండేషన్, స్ఫూర్తి ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీల సహకారంతో ఎంఈవో చేతులమీదుగా మంగళవారం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. బయ్యారం మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో జీకేఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంఈవో దేవేంద్రాచారి, హెచ్‌ఎం లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యాయులు గాయత్రి, లావణ్య, పల్లవి, సునీత, శ్రీలత పాల్గొన్నారు.